# భారత ఆర్థిక వ్యవస్థ

## భూసంస్కరణల చట్టాలు - మొదటిదశ (1948-73)

**1.** వ్యవసాయ సంస్కరణల కమిటీ సూచనల ప్రకారం హైదరాబాద్ రాష్ట్రంలో జాగీర్దార్ల వ్యవస్థ ఎప్పుడు రద్దు అయ్యింది?

1) 1949, ఆగస్టు 15　　2) 1949, ఆగస్టు 16

3) 1949, ఆగస్టు 17　　4) 1949, ఆగస్టు 18

**2.** కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| i) 1949 | ఎ) హైదరాబాద్ (తెలంగాణ) కౌలు, వ్యవసాయ భూముల చట్టం |
| ii) 1950 | బి) ఆంధ్రప్రదేశ్ (తెలంగాణ) ఇనాముల రద్దు చట్టం |
| iii) 1955 | సి) ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (భూకమతాల పరిమితి) చట్టం |
| iv) 1973 | డి) హైదరాబాద్ జాగీర్ల రద్దు, క్రమబద్ధీకరణ చట్టం |

1) i-సి, ii-డి, iii-ఎ, iv-బి　　2) i-డి, iiసి, iii-ఎ, iv-బి

3) i-ఎ, ii-బి, iii-డి, iv-సి　　4) i-డి, ii-ఎ, iii-బి, iv-సి

**3.** హైదరాబాద్ సంస్థానంపై పోలీసు చర్య తర్వాత మేజర్ జనరల్ చౌదరి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) కుమరప్ప కమిటీ

2) హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ

3) రాజ్ కమిటీ

4) ఫైవేవీ కావు

**4.** కిందివాటిలో కుమరప్ప కమిటీ సిఫారసులకు అనుగుణంగా అమల్లోకి వచ్చిన సంస్కరణలు ఏవి?

1) మధ్యవర్తుల తొలగింపు　　2) కౌలుదారుల పరిరక్షణ

3) భూ కమతాల గరిష్ఠ పరిమితి విధింపు　　4) అన్నీ

**5.** 1949 జాగీర్దార్ల రద్దు చట్టం ప్రకారం 7866 గ్రామాల్లో ఎంత మంది జాగీర్దార్లను తొలగించారు?

1) 1975　　2) 1075　　3) 975　　4) 9750

**6.** ఆంధ్రా ప్రాంతంలో జమీందారీ రద్దు చట్టం ఎప్పుడు అమల్లోకి వచ్చింది?

1) 1948　　2) 1949　　3) 1950　　4) 1953

**7.** హైదరాబాద్ ఇనాముల రద్దు చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1955　　2) 1956　　3) 1957　　4) 1958

**8.** ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత అన్ని రకాల ఇనాం భూములను రద్దు చేస్తూ చేసిన చట్టాన్ని ఎప్పటి నుంచి వర్తింపజేశారు?

1) 1965　　2) 1966　　3) 1967　　4) 1968

**9.** ఆంధ్రా ప్రాంతంలో మధ్యవర్తుల తొలగింపు (జమీందారీ రద్దు) కోసం 1938లో నివేదిక సమర్పించిన కమిటీ ఏది?

1) ప్రకాశం కమిటీ　　2) కళా వెంకటరావు కమిటీ

3) N.G. రంగా కమిటీ　　4) కుమరప్ప కమిటీ

**10.** ఇనాముల రద్దు చట్టం ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

1) ఇనాందార్లు తమ అవసరాలకు ఉంచుకోవాల్సిన కనిష్ఠ భూమిని నిర్ధారించారు.

2) ఇనాందారు కుటుంబ కమతంగా నిర్ధారించిన భూమికి 4 1/2 రెట్ల భూమిని ఉంచుకోవచ్చు.

3) కౌలుదారుల కుటుంబ కమతాన్ని నిర్ణయించి, దానికి 4 1/2 రెట్ల భూమిని కౌలు చేసుకోవచ్చు.

4) ఇనాందారు, కౌలుదారుల వద్ద ఉండే భూమికి పరిమితిని విధించలేదు.

**11.** నిమ్న జాతికి చెందిన పేదవాళ్లని తమ ఇనాం భూములను స్వాధీనం చేసుకోవద్దని కోరిన ఇనాందార్లు ఎవరు?

1) బిధుమత 2) నీరడి 3) బలవతా 4) అన్నీ

**12.** కిందివాటిలో వక్ఫ్ భూములు ఏవి?

1) ముస్లింలకు కేటాయించిన భూములు

2) పేదవారికి కేటాయించిన భూములు

3) ఇస్లాం మతోద్ధరణకు నిజాం కేటాయించిన భూములు

4) నిజాం సొంత ఖర్చులకు కేటాయించిన భూములు

**13.** హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల చట్టం 1950 ప్రకారం కిందివాటిలో సరికానిది ఏది?

1) వివిధ చారిటబుల్, మత సంబధమైన ఇనాం భూములకు వర్తిస్తుంది.

2) వరసగా ఆరేళ్లు కౌలు చేసిన వారికి ఆ భూమిపై వంశ పారంపర్య హక్కులు వస్తాయి.

3) కౌలుదారులు కౌలు చెల్లిస్తున్నంత కాలం వారిని తొలగించే వీలు లేదు.

4) కౌలుదారు భూమిని విభజన చేసి, ఇతరులకు కౌలుకు ఇస్తే ఆ ఒప్పందం రద్దు అవుతుంది.

**14.** తెలంగాణలో ఉన్న కౌలు విధానాలు ఏవి?

1) బెతాయ్ 2) గల్లామక్తా 3) సర్ఫేఖాస్ 4) అన్నీ

**15.** కిందివాటిలో కౌలును నగదుగా చెల్లించే పద్ధతి ఏది?

1) బెతాయ్ 2) గల్లామక్తా 3) సర్ఫేఖాస్ 4) ఏవీ కావు

**16.** కౌలు సంస్కరణల్లో ఉండే ప్రధానాంశం ఏది?

1) కౌలు భద్రత

2) కౌలు పరిమాణం

3) కౌలుదారునికి యాజమాన్యపు హక్కు

4) పైవన్నీ

**17.** కౌలు చట్టం ప్రకారం 'రక్షిత కౌలుదారులు'గా గుర్తింపు పొందినవారు ఎవరు?

1) 1933 నుంచి 1943 మధ్య కాలంలో వరసగా ఆరేళ్లకు తగ్గకుండా భూములను కౌలు చేస్తున్నవారు.

2) 1948 నుంచి ఆరు సంవత్సరాలు కౌలుదార్లుగా ఉన్నవారు.

3) మత సంబంధ ఇనాం భూములను సాగు చేస్తున్నవారు.

4) 1, 2

**18.** కౌలు చట్టం ప్రకారం తెలంగాణలో కౌలు భద్రతను ఎంత కాలంగా నిర్ణయించారు?

1) 5 సంవత్సరాలు 2) 6 సంవత్సరాలు 3) 10 సంవత్సరాలు 4) 12 సంవత్సరాలు

**19.** కౌలు చట్టం ప్రకారం మాగాణి, మెట్ట భూములకు కౌలు పరిమాణాన్ని ఎంత చొప్పున నిర్ణయించారు?

1) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 1 నుంచి 2 రెట్లు, మాగాణి భూములకు 4 నుంచి 5 రెట్లు

2) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 4 నుంచి 5 రెట్లు, మాగాణి భూములకు 3 నుంచి 4 రెట్లు

3) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 5 నుంచి 6 రెట్లు, మాగాణి భూములకు 2 నుంచి 3 రెట్లు

4) భూమి రెవెన్యూ ఆధారంగా మెట్ట భూములకు 3 నుంచి 4 రెట్లు, మాగాణి భూములకు 4 నుంచి 5 రెట్లు

**20.** హైదరాబాద్ 'కౌలు చట్టం'లో కౌలుదారులను తొలగించి, భూస్వామి భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కౌలుదార్ల కోసం ఆర్డినెన్స్ జారీ చేసింది. దాన్ని ఏ సంవత్సరంలో చేశారు?

1) 1951 2) 1952 3) 1953 4) 1954

**21.** హైదరాబాద్ తొలగింపుల నిలుపుదల (ప్రివెన్షన్ ఆఫ్ ఎవిక్షన్) ఆర్డినెన్స్ ప్రకారం నిర్ణయించిన కౌలు పరిమాణం ఎంత?

1) మాగాణి భూముల ఉత్పత్తిలో 1/3వ వంతు, మెట్ట భూముల ఉత్పత్తిలో 1/4వ వంతు

2) మాగాణి భూముల ఉత్పత్తిలో 1/2వ వంతు, మెట్ట భూముల ఉత్పత్తిలో 1/3వ వంతు

3) మాగాణి భూముల ఉత్పత్తిలో 1/4వ వంతు, మెట్ట భూముల ఉత్పత్తిలో 1/3వ వంతు

4) మాగాణి భూముల ఉత్పత్తిలో 2/3వ వంతు, మెట్ట భూముల ఉత్పత్తిలో 2/4వ వంతు

**22.** హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లు 1953 ప్రకారం రక్షిత కౌలుదారుల నుంచి భూస్వాములు సొంత వ్యవసాయం కోసం తీసుకునే భూ పరిమాణం ఎంత?

1) కౌలుదారులకు భూమి ఉన్నా లేకపోయినా భూస్వామి ఒక కుటుంబ కమతాన్ని తీసుకోవచ్చు

2) భూస్వామి కౌలుదారుడికి కుటుంబ కమతాన్ని వదిలి, దానికి 3 రెట్ల భూమిని తీసుకోవచ్చు

3) కౌలుదారుడికి ఒక బేసిక్ కమతాన్ని వదిలి, కుటుంబ కమతానికి 2 రెట్ల భూమిని తీసుకోవచ్చు

4) పైవన్నీ

**23.** హైదరాబాద్ కౌలు, వ్యవసాయ భూముల సవరణ బిల్లును 1955లో తెలంగాణలోని ఏ జిల్లాల్లో అమలు చేశారు?

1) ఆదిలాబాద్, కరీంనగర్ 2) ఖమ్మం, కరీంనగర్

3) వరంగల్, ఖమ్మం 4) వరంగల్, నిజామాబాద్

**24.** కౌలు సంస్కరణ చట్టం (1950) ద్వారా ఎన్ని లక్షల కౌలుదారులకు రక్షిత కౌలుదారి సర్టిఫికెట్ ఇచ్చారు?

1) 5 లక్షలు 2) 6 లక్షలు 3) 7 లక్షలు 4) 8 లక్షలు

**25.** ఆంధ్రా ప్రాంత కౌలుదార్ల రైతు రక్షణ చట్టాన్ని మద్రాసు ప్రభుత్వం ఎప్పుడు చేసింది?

1) 1947 2) 1948 3) 1949 4) 1950

**26.** ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత కౌలు సంస్కరణల కోసం ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) A.M. ఖుస్రో కమిటీ 2) కళా వెంకటరావు కమిటీ

3) N.G. రంగా కమిటీ 4) లక్కరాజు సుబ్బారావు కమిటీ

**27.** ఆంధ్రప్రదేశ్ కౌలు చట్టం 1956 ప్రకారం కౌలు పరిమాణాన్ని ఎంతగా నిర్ణయించారు?

1) స్థూల ఉత్పత్తిలో 26 1/3 నుంచి 30% వరకు

2) స్థూల ఉత్పత్తిలో 27 1/3 నుంచి 40% వరకు

3) స్థూల ఉత్పత్తిలో 28 1/3 నుంచి 50% వరకు

4) స్థూల ఉత్పత్తిలో 29 1/3 నుంచి 60% వరకు

**28.** తెలంగాణ ప్రాంతంలోని రైత్వారీ, జాగీర్దారీ ప్రాంతాల్లో వేలకొద్దీ రక్షిత కౌలుదారులను వెళ్లగొట్టిన విషయం ఎవరి పరిశోధనలో తేలింది?

1) పి. కుమరయ్య 2) ఖుస్రో 3) వి. గోపాలక్రిష్ణయ్య 4) ఎల్. సుబ్బారావు

**29.** కిందివాటిలో హైదరాబాద్ వ్యవసాయ సంస్కరణల కమిటీ భూ కమతాలపై గరిష్ఠ పరిమితికి చేసిన సూచన ఏది?

1) నెలకు రూ. 150 ఆదాయం ఇచ్చే భూములను ఆర్థిక కమతంగా గుర్తించాలి.

2) 2 ఎకరాల మాగాణి లేదా 15 ఎకరాల మెట్ట భూమిని కుటుంబ కమతంగా గుర్తించాలి.

3) గరిష్ఠ పరిమాణం ఆర్థిక కమతానికి 5 రెట్లు ఉండాలి.

4) పైవన్నీ

**30.** హైదరాబాద్ రాష్ట్రంలో కౌలు వ్యవసాయ ఖర్చులు పోగా ఎంత నికర ఆదాయాన్ని కుటుంబ కమతంగా గుర్తించారు?

1) రూ. 600 2) రూ. 700 3) రూ. 800 4) రూ. 900

**31.** ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత 1958లో ప్రవేశపెట్టిన బిల్లు ద్వారా నిర్ణయించిన భూముల నికర ఆదాయ గరిష్ఠ పరిమితి ఎంత?

1) రూ. 3,600 2) రూ. 3,700 3) రూ. 3,800 4) రూ. 3,900

**32.** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమతి చట్టాన్ని మొదటిసారిగా ఎప్పుడు చేశారు?

1) 1958 2) 1959 3) 1960 4) 1961

**33.** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమతాల గరిష్ఠ పరిమితి చట్టం (1961) కింది ఏ అంశాన్ని సూచిస్తుంది?

1) 70% వ్యవసాయ భూమి భూస్వాముల చేతుల్లో ఉన్నట్లు గుర్తించడం.

2) భూముల కనిష్ఠ, గరిష్ఠ పరిమితులను 27 నుంచి 324 ఎకరాలుగా నిర్ణయించడం.

3) 30 లక్షల ఎకరాల మిగులు భూమి గుర్తింపు.

4) పైవన్నీ

**34.** 1961 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం తెలంగాణ ప్రాంతంలో గుర్తించిన మిగులు భూమి ఎంత?

1) 21000 ఎకరాలు 2) 22000 ఎకరాలు

3) 23000 ఎకరాలు 4) 24000 ఎకరాలు

**35.** 1961 భూ గరిష్ఠ పరిమితి చట్టం ప్రకారం కుటుంబ యూనిట్ సభ్యుల సంఖ్యను ఎంతగా నిర్ణయించారు?

1) కుటుంబంలో నలుగురు సభ్యులు

2) కుటుంబంలో అయిదుగురు సభ్యులు

3) కుటుంబంలో ఆరుగురు సభ్యులు

4) పైవేవీ కావు

**36.** ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (భూ కమతాల పరిమితి) చట్టం – 1973 కు ఏ రాజ్యాంగ సవరణ ద్వారా రక్షణ కల్పించారు?

1) 31వ రాజ్యాంగ సవరణ 2) 32వ రాజ్యాంగ సవరణ

3) 33వ రాజ్యాంగ సవరణ 4) 34వ రాజ్యాంగ సవరణ

**37.** భూ పరిమితి చట్టం 1973 ప్రకారం కుటుంబ సభ్యుల గరిష్ఠ పరిమితి యూనిట్ ఎంత?

1) నలుగురు సభ్యులు 2) అయిదుగురు సభ్యులు

3) ఆరుగురు సభ్యులు 4) ఏవీకావు

**38.** 1973 భూపరిమితి చట్టం బినామీ బదలాయింపులకు అడ్డుకట్ట వేయడానికి ఏయే సంవత్సరాల మధ్య అక్రమ భూ బదలాయింపులను రద్దు చేసింది?

1) 24-1-1971 నుంచి 1-1-1975
2) 30-1-1970 నుంచి 31-1-1980
3) 25-1-1981 నుంచి 2-1-1985
4) 1-1-1970 నుంచి 31-1-1980

## జవాబులు

1-1; 2-4; 3-2; 4-4; 5-3; 6-3; 7-1; 8-3; 9-1; 10-4; 11-4; 12-3; 13-1; 14-4; 15-3; 16-4; 17-4; 18-2; 19-2; 20-2; 21-1; 22-4; 23-3; 24-2; 25-3; 26-4; 27-3; 28-2; 29-4; 30-3; 31-1; 32-4; 33-4; 34-3; 35-2; 36-4; 37-2; 38-1.

**రచయిత: దాడి నారాయణరావు**

www.eenadupratibha.net
www.eenadupratibha.net